బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మన్సూరాబాద్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కొసనం వెంకట్‌రెడ్డి

ఎవరెన్ని కుట్రలు పన్నినా విజయం సుధీర్‌రెడ్డిదే..

మన్సూరాబాద్, అక్టోబర్ 18: నీతి, నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు కంకణం పూనుతున్నారని బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కొసనం వెంకట్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో బుధవారం డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొసనం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలంలో ఎల్బీనగర్‌ను గుర్తు పట్టలేనంతగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికే తమ మద్దతు ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని కుట్రలు, అబద్ధపు ప్రచారాలు చేసినా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజయాన్ని ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత, తేజస్విని, స్వాతిరెడ్డి, పద్మ, మాలతి, శైలజ, రాధిక, సుస్మిత, పారిజాత, నర్మదా, లీలా, కల్పజా, సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారికి లక్ష తులసి పుష్పార్చన

వేంకటేశ్వర స్వామికి లక్ష తులసి పుష్పార్చన నిర్వహిస్తున్న దృశ్యం

వనస్థలిపురం, అక్టోబర్ 18: సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం స్వామివారికి నిర్వహించిన లక్ష తులసి పుష్పార్చన కన్నుల పండువగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సుప్రభాతసేవ, తిరువారాధన, సహస్రనామార్చన, సువర్ణ పుష్పార్చన, బాల భోగ నివేదన, ఉత్సవ మూర్తులకు అభిషేకము, కూబేర హోమములను నిర్వహించారు. సాయంత్రం పరివార హోమములు, తిరువీధి ఉత్సవము, లక్ష్మీవైభవం, పురుషాకార స్వరూపం ప్రవనాలు జరిగాయి.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

హయత్‌నగర్, అక్టోబర్ 18: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని శ్రీజ్ఞాన చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ఎస్ఎన్ మూర్తి, డైరెక్టర్స్ ఎం.స్వప్నకోటేశ్వరరావు అన్నారు. బుధవారం హయత్‌నగర్‌లోని శ్రీజ్ఞాన చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో బతుకమ్మ సంబురాల అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మల చుట్టూరా ఆటపాటలతో నృత్యాలు చేయడం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ కె.సందీప్, పి.నాగేశ్వరి, స్టాఫ్ మెంబర్స్ వాణి, పద్మశ్రీ, సీతాదేవి, శ్రీదేవి, పార్వతి, సౌజన్య, నుశ్రత్, సిబ్బంది పాల్గొన్నారు.

మోహన్‌నగర్ చిత్తారమ్మ దేవాలయంలో మహాలక్ష్మీదేవిగా అమ్మవారు

కొత్తపేట ప్రసన్న మహంకాళి దేవాలయంలో వైష్ణవి దేవిగా అమ్మవారు

శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో మహాలక్ష్మి దేవిగా అమ్మవారు

త్రిశక్తి దేవస్థానంలో కూష్మాండ దుర్గాదేవి అలంకారంలో మహాదుర్గా దేవి

దుర్గతి నాశిని.. సద్గతిదాయిని
మహాలక్ష్మి నమోస్తుతే..

- వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు
- అమ్మవారికి పూజలు.. కుంకుమార్చనలు

ఎల్బీనగర్/వనస్థలిపురం/చంపాపేట/మన్సూరాబాద్, అక్టోబర్ 18: బీఎన్‌రెడ్డినగర్ హరిహరపురం కాలనీలోని త్రిశక్తి అమ్మవార్ల దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాలుగోరోజైన బుధవారం మహా దుర్గాదేవి అమ్మవారు కూష్మాండ దుర్గాదేవి అమ్మవారి అలంకారంలో దర్శనమిచ్చారు. అదే విధంగా మహా సరస్వతి దేవి అమ్మవారు గాయత్రి మాత అలంకారంలో, మహాలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ డి.విజయ్‌కుమార్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎన్.నారాయణరెడ్డి, రవీంద్ర కుమార్, రజిత, ఈశ్వర్‌రావు, స్వతంత్ర్యరెడ్డి, రవీంద్రారెడ్డి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ దుర్గాస్థలిలో...

వనస్థలిపురం రైతు బజార్ సమీపంలోని హుడాపార్కు దుర్గాస్థలిలో నవరాత్రి ఉత్సవాలు బుద్దోలు అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. దుర్గా స్థలి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

- సహారాస్టేట్స్‌కాలనీలో నెలకొల్పిన మండపం, సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయం, శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారిని మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహారాస్టేట్స్‌కాలనీలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాపోలు విశ్వనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.
- చంపాపేట డివిజన్ దుర్గానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన దుర్గమాత పూజలు బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించి.. అన్నదానం చేశారు. ముఖ్య అతిథులుగా జయచంద్రారెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్త బిల్లకంటి కిరణ్‌కుమార్ గుప్తా, సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు బి.వెంకటేశ్, అధ్యక్షుడు కుడుముల యాదగిరిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంద్‌దీక్షిత్, పి.రామకృష్ణాచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగ జగన్నాథ్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు ఎస్.సతీశ్‌కుమార్, ఎస్.సందీప్‌కుమార్, బి.రవిప్రశాంత్, పి.రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.వెంకట్‌రెడ్డి, కోశాధికారి బిల్లకంటి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ షిర్డీసాయిబాబా దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చండీ హోమంలో పాల్గొన్న చైర్మన్ గుండ మల్లయ్య తదితరులు

దుర్గానగర్ కాలనీలో పూజలు నిర్వహిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, భక్తులు

సహారాస్టేట్స్‌కాలనీలో అమ్మవారి వద్ద కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

రైతుబజార్ దుర్గాస్థలిలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న బుద్దోలు అర్జున్‌గౌడ్ తదితరులు

సీఎం కేసీఆర్ ఇస్తున్న పింఛన్‌తో ఆత్మగౌరవం పెరిగింది

మహేశ్వరం, అక్టోబర్ 18: వృద్ధులు, వితంతువులను గతంలో ఎవరూ పట్టించుకోలేదు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతనే మాకు పింఛన్ ఇస్తుండు. కేసీఆర్ సార్ ఎక్కడ ఉన్నా సల్లగా ఉండాలి. ఆయన మేలు ఎప్పటికీ మరువం. సారు మల్లా వస్తే అందరి బతుకులు మారుతాయి. 2 వేల పింఛన్లను 3 వేలు చేసిండు ఇప్పుడు 4 వేలు ఇస్తానంటుండు. మాకు సంతోషంగా ఉంది. రైతులు, ఇతర కులస్తులకు తగిన సాయం అందిస్తుండు. కేసీఆర్ ఇస్తున్న పింఛన్లతో మాకు ఆత్మగౌరవం పెరిగింది.

– మంఖాల శాంతమ్మ, వృద్ధురాలు, మహేశ్వరం